# బోరంచ నల్లపోచమ్మను దర్శించుకున్న మంత్రి



**అల్లాదుర్గం, మే 14, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రిని అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నల్లపోచమ్మను దర్శించుకుంటున్న రాజనర్సింహా

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

**సిద్దిపేట అర్బన్, మే 14, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన సయ్యద్ సలిమొద్దీన్ అనారోగ్యంతో అసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతిడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబీకులను సీపీ డా॥అనురాధ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. శాఖ పరంగా రావాల్సిన బెనిఫిట్స్ త్వరలోనే అందజేస్తామన్నారు. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ విజయ్ భాస్కర్, అర్‌ఎస్ఐ వెంకటరమణ, పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది సిద్దిపేట పట్టణంలోని నసీర్‌నగర్‌లో అతని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.20 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియల్లో త్రీ టౌన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





సిద్దిపేట నుంచి ఈవీఎంలను నర్సాపూర్‌లోని బివిఅర్ఐటి కళాశాలకు తరలిస్తున్న దృశ్యం

## స్ట్రాంగ్‌రూమ్‌లో అభ్యర్థుల భవిత

**-పటిష్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూంలకు తరలిన ఇవిఎంలు**

**-19 రోజుల తర్వాత తేలనున్న భవితవ్యం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలోని 848 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన పోలింగ్ ఇవిఎంలను పటిష్టమైన బందోబస్తు మధ్య మొదటి పంపిణీ కేంద్రాలకు తరలించారు.అనంతరం అక్కడి నుంచి భారీ బందోబస్తు మధ్య సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలకు చెందిన ఇవిఎంలను నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటుచేసి స్ట్రాంగ్ రూంలకు తరలించారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంకు సంబంధించి 304 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన పోలింగ్ ఇవిఎంలతోపాటు బెజ్జంకి మండల పరిధిలోని ఆయా గ్రామాల ఇవిఎంలను కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని చేర్యాల, మద్దూరు, కొంరవెల్లి, దూళ్‌మిట్టల ఇవిఎంలను భువనగిరిలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంకు తరలించారు. ఇవిఎంల తరలింపును జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మిక్కిలేనని మనుచౌదరి సిద్దిపేటలో దగ్గరుండి పరిశీలించారు. మొత్తం మీద పార్లమెంటు అభ్యర్థుల భవితవ్యం తేలడానికి 19 రోజుల సమయం ఉండడంతో ఇవిఎంలో భద్రంగా ఉంది.

## గీతంలోని స్ట్రాంగ్ రూంకు చేరిన ఈవీఎంలు



గీతంలోని స్ట్రాంగ్ రూంకు తరలిస్న్ను ఈవీఎంలు


**పుల్కల్, మే 14, ప్రభాతవార్త :** సాయుధ పోలీసుల బందోబస్తు మధ్య సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను మంగళవారం పటాన్‌చెరు మండలపరిధిలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. అందోల్ అసింబ్లి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన పోలింగ్ అనంతరం ఆయా పోలింగ్ బూత్‌ల నుంచి ఈవీవెంలను, వివి ప్యాట్‌లను మండల పరిధిలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు అర్ధరాత్రి వరకు తరలించారు. నియోజకవర్గంలోని 313 పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ యూనిట్ 1,2తో పాటు కౌంటింగ్ యూనిట్లు, వివి ప్యాట్‌లను ఎన్నికల ఏజంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూంకు తరలించారు.అందోల్-జోగిపేట ఆర్‌డిఓ పాండు, సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్యగైడ్, జోగిపేట సిఐ అనిల్‌కుమార్, పుల్కల్ ఎస్ఐ కే శ్రీకాంత్‌ల పర్యవేక్షణలో రెండు కంటేనర్ వాహనాల్లో సాయుధ పోలీసు బలగాల బందోస్తుతో మంగళవారం తెల్లవారుజాము రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించారు.

## రెండుచోట్ల పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**

**నర్సాపూర్, మే 14, ప్రభాతవార్త :** మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఓట్ల లెక్కింపు నర్సాపూర్‌లో రెండుచోట్ల జూన్ 4న నిర్వహిస్తున్నామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 5 అసెంబ్లీ నియోజకవర్గాల లెక్కింపు ఉండగా, రెండు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నర్సాపూర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా బివిఆర్ఐటి కలాశాలలోనర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, మెదక్, సిద్దిపేట నియోజకవర్గాల ఓట్లు లెక్కింపు ఉండగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల పార్లమెంట్ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ 7 నియోజకవర్గాల కు సంబందించిన ఈవిఎంలను ఈ రెండు చోట్లలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు.

## స్ట్రాంగ్‌రూంకు తరలిన ఈవీఎంలు



ఈవీఎంలను స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్న అధికారులు, పోలీసులు

**జహీరాబాద్, మే 14, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ శివారులోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు సోమవారం జరిగిన పార్టీమెంట్ ఎన్నికల ఈవీఎంలు, వివి ప్యాట్‌లను ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాజు, డిఎస్‌పి రామ్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య జహీరాబాద్ స్ట్రాంగ్ రూం నుంచి తరలించారు. పోలింగ్ అయిన ఈవీఎంలను, రాజకీయ పార్టీల ఏజంట్ల సమక్షంలో సీల్ చేసి పోలిసు బందోబస్తు మధ్య జహీరాబాద్ నుంచి గీతం యూనివర్సిటీకి తరలించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**తొగుట, మే 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఘనపురం గ్రామానికిచెందిన గడ్డమీది రాజిరెడ్డి కూతురు కస్తూరి లలిత అనారోగ్యంతో లక్ష్మీదేవిపల్లి గ్రామంలో మరణించగా ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# సిద్దిపేట జిల్లాలో పురుషులకంటే మహిళలే బెటర్

**మెదక్ పార్లమెంటు పరిధిలో ఓటింగ్‌కు దూరం 1,52,381 మంది**

**కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుస్నాబాద్, బెజ్జకింలో 61, 212 మంది ఓటింగ్‌కు దూరం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జిల్లాలో సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో పురుషులకుంటే మహిళలే ఎక్కువ మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిద్దిపేట జిల్లా ఓటర్లు మెదక్, కరీంనగర్, భువనగిరి మూడు జిల్లాలోని పార్లమెంటు అభ్యర్థులకు ఓటు వేశారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు మెదక్ పార్లమెంటు అభ్యర్థులకు ఓటు వేయగా, హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి మండలంకు చెందిన ఓటర్లు కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థులకు ఓటు వేశారు. అలాగే మద్దూరు, చేర్యాల, కొంరవెల్లి,దూళ్‌మిట్ట మండలలాకు చెందిన ఓటర్లు భువనగిరి పార్లమెంటు అభ్యర్థికి ఓటు వేశారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే పోలింగ్‌లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా పోలింగ్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని మానుకొండూరు నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి, జనగామ నియోజకవర్గ ం పరిధిలోని మద్దూరు, కొ ంరవెల్లి, చేర్యాల, మండలాలు మినహాయించి సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల పరిధిలో 9,66,330 మంది ఓటర్లు ఉండగా 7,91,135 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలో 121715 మంది పురుషులు, 125981 మంది మహిళ ఓటర్లుకు గానూ మొత్తం 247701 మంది ఓటర్లు ఉండగా సోమవారం జరిగిన పోలింగ్‌లో పురుషులు 95222, మహిళలు 96137 మంది మొత్తం 191359 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో పురుషులు 116436 మహిళలు 121684 మంది మొత్తం 237591 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 87030 మంది, మహిళలు 87912 మంది మొత్త ం 174969 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో పురుషులు 97198 మంది, మహిళలు 102922 మంది ఉండగా మొత్తం 200125 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 81426, మహిళలు 83526 మంది మొత్తం 164952 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గజ్వేల్‌లో పురుషులు 138186, మహిళలు 142722 మంది మొత్తం 280913 మంది ఓటర్లు ఉండగా పురుషులు 113239 మహిళలు 112366 మొత్తం 225607 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి మండలంలో 28585 మంది ఓటర్లు ఉండగా 23713 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ పార్లమెంటు పరిదిలోని సిద్దిపేటలో ఓటింగ్‌కు దూరంగా వున్నది 62622, దుబ్బాకలో 35173, గజ్వేల్‌లో 54586 మంది ఓటింగ్‌కు దూరంగా వున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంతోపాటు బెజ్జంకి మండలం కలుపుకొని 61212 మంది ఓటింగ్‌కు దూరంగా వున్నారు.



ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

## ఉపాధి హామీ కూలీల ధర్నా

**జహీరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తమకు పనిభారం తగ్గించాలని, చేసిన పనులకు డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల పరిధిలోని అల్గోల్ గ్రామానికి చెందిన 200 మంది ఉపాధి కూలీలు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనిభారం తగ్గించాలన్నారు. పనులు చేసిన కూలీలందరికి ఒకే విధంగా డబ్బులు అందించడం లేదని, ఈ విధానాన్ని సవరించి ఒకే విధగా డబ్బులు అందించాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లోని ఉపాధి పనులకు ప్రభుత్వం అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. కూలీ బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు.

## రైతులకు ఇప్కో కిసాన్ డ్రోన్ అందజేత



రైతులకు ఇప్కో కిసాన్ డ్రోన్ అందజేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, మే 14, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం పంట చేళ్లలో పిచికారి డ్రోన్‌ను అందజేసినట్లు చిన్నకోడూరు రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం చైర్మన్ ఏలేటి వెంకటరెడ్డి తెలిపారు. ఇప్కో కంపెనీ అందిస్తున్న డ్రోన్‌ను మండలంలోని అయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.16 లక్షల విలువగల ఎలక్ట్రికల్ అటోను సంఘానికి అందించినట్లు తెలిపారు. రైతుల పెట్టుబడి తగ్గించి అదాయం పెంచడానికి ఈ డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఎండి. కృపాకర్, కృష్ణ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా వలయంలో ఈవీఎంలు, వివిప్యాట్‌లు

**నర్సాపూర్, మే 14, ప్రభాతవార్త :** మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి నర్సాపూర్‌లో సుమారు 84 శాతం ఓటింగ్ పోలయిందని అధికారులు తెలిపారు. కాగా పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎంలను, వివిప్యాడ్లను నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరిలించారు. ఇందులో 5 నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచారు. అదేవిధంగా నర్సాపూర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మరో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలను. వివిప్యాడ్‌లను స్ట్రాంగ్ రూమ్‌లకు తరిలించి భద్రపరిచారు. ఈ మేరకు నర్సాపూర్‌లో మొత్తం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 నియోజకవర్గాల ఈవిఎంలను, వివిప్యాడ్లను ఈ రెండు స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్ర పర్చడం జరిగింది. స్టాంగ్ రూమ్‌ల వద్ద పోలీసులు మూడంచెల భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. అంతేగాక అగ్నిమాపక వాహనాన్ని సైతం అందుబాటులో ఉంచారు.కాగా మెదక్ పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు జూన్ 4న నిర్వహిస్తుండగా అప్పటి వరకు ఈ స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవిఎంలను, వివిప్యాడ్‌లను భద్రతా వలయంలో ఉంచారు. ఈ సందర్భంగా ప్రథభుత్వాధికారులు అనునిత్యం పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు.



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద గట్టి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

### స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు

నర్సాపూర్ పట్టణంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరిచిన ఈవిఎంలను, వివిప్యాడ్లను మంగళవారం మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్‌తోపాటు పలువురు బిజెపి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవిఎంల భద్రత ఏర్పాట్లు ఏవిదంగా ఉన్నాయో అధికారులను వారు అడిగి తెలుసుకున్నారు. గట్టి బందోబస్తు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ సమయంలో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు, రాష్ట్ర కార్యదర్గసభ్యులు మురళీయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ వెంకటరమణారావు, కౌన్సిలర్‌లు లతరమేశ్‌యాదవ్, సంగసాని సురేశ్, మండల బిజెపి అధ్యక్షులు నీలినాగేశ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయలుగౌడ్, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**సిద్దిపేట రూరల్, మే 14, ప్రభాతవార్త :** బిసి సంక్షేమశాఖ అధ్వర్యంలో మంగళవారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ అధికారి దేవకీదేవి, డిఅర్‌డిఎ పిడి జయదేవ్, బిసి సంక్షేమ శాఖ అధికారి సరోజ. శారద, నాగరాజు తదితరులు భగీరథ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుల ర్పించారు. భగీరథుడు గంగంను భువికి తీసుకు వచ్చిన మహాముని అన్నారు. హిందూ సాహిత్యంలో ఇక్ష్వాకు రాజవంశానికి చెందిన పురాణ రాజు, హిందూ నది దేవత గంగాగా వ్యక్తీకరించబడిన పవిత్రమైన గంగానదిని స్వర్గం నుంచి భూమిపైకి తపస్సు చేయడం ద్వారా తీసుకవచ్చిన పురాణానికి అయన బాగా పేరు పొందాడని తెలిపారు.



భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తీర్మానం





మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మిరుదొడ్డి, మే 14, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్ అన్నారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకంల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల ఉపాధ్యక్షులు గజభీంకర్ అశోక్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడంతో పాటు నాయకులను, కార్యకర్తలను బూతు మాటలు తిట్టినట్లు తెలిసిందన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు అశోక్‌ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అశోక్ ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదన్నారు. అశోక్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలు, బాలగౌడ్, యాదవరెడ్డి, నరసింహరెడ్డి, శ్రీధర్, సుమలత, మల్లేశం, భూపాల్‌రెడ్డి, మధు, శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, దయాకర్‌రెడ్డి, చందు, వంశీరెడ్డి, రవీందర్, జగన్, రమేష్ పాల్గొన్నారు.

# లాఠీచార్జి చేయించిన ఆర్డిఓపై చర్యలు తీసుకోవాలి

**టిఎస్ యుటిఎఫ్ డివిజన్ నాయకుల డిమాండ్**

**నారాయణఖేడ్ టౌన్, మే 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులపై లాఠీచార్జిచేయించిన నారాయణ ఖేడ్ ఆర్‌డిఓపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ డివిజన్ టిఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు కాశీ నాథ్ జాదవ్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠా చార్జి చేయించడం సమాజంపై దాడిచేయడం లాంటిదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఓ, ఏపిఓలకు రోజుకు 6వందలు, ఓపిఓలకు 4వందలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జిఓ 691ను ఈ నెల 11న విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఓ, ఏపిలోకు 3150 రూపాయలు చెల్లించగా నారాయణఖేడ్‌లో 2550 రూపాయలు చెల్లించడం సరికాదన్నారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేరు వేరుగా రెమ్యూనరేష్‌న్ చెల్లించడం సరికాదని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణ కోల్పోయి లాఠీ చార్జి చేసి ఉపాధ్యాయులను గాయపర్చారని మండిపడ్డారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కార్యదర్శులు ఏసప్ప, నరేష్, డివిజన్ నాయకులు హరిసింగ్, దేవదానం, విఠల్, కాశీరాం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న టిఎస్ యుటిఎఫ్ నాయకులు

## ఆర్‌డిఓపై చర్యలు తీసుకోవాలి

**-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మంజరి**

**సంగారెడ్డి టౌన్, మే 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్‌డిఓపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్రన కార్యదర్శి వైజ్ఞాన మంజరి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజరి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు సాయి తేజ, కేశవరావు, ప్రభాకర్, సుధాకర్, అనురాధ తదితర ఉపాధ్యాయులపై ఆర్‌డిఓ పోలీసులతో లాఠీ చార్జి చేయించడం తగదని హెచ్చరించారు. ఉపాధ్యాయులపై దాడిచేయించిన ఆర్‌డిఓపై వెంటన చర్యలు తీసుకోవాలన ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి పి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సాయి తేజ, దేవేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించిన**

## అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి**

**కొల్చారం, మే14 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రాంతంలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన 5 రోజుల భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నందుకు అమానుషంగా, అమానవీయంగా రెండు రోజులు ఓపికతో విధులు నిర్వహించిన వారిపై పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించడానికి టీపీటీఎఫ్ మెదక్ జిల్లా పక్షాన ఖండిస్తున్నామని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలు ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులతో బల ప్రయోగం చేయడం అత్యంత దారుణమని, ఎన్నికల శిక్షణలో ఉపాధ్యాయులు విధులు విధుల పట్ల ఎంతో అంకిత భావంతో పనిచేస్తారని పొగిడిన అధికారులే పనులు ముగించుకున్నాక దాడులు చేయించడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ గొడవకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఉపాధ్యాయులపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

**-టిపిటిఎఫ్ నాయకుల డిమాండ్**

**పాపన్నపేట, మే 14, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించిన ఆర్‌డిఓపై వెంటనే చర్యలు తీసుకోవాలని టిపీటిఎప్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకటరామిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావాల్సిన 5 రోజులు భత్యంను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకంగా చెల్లించాలని అడిగినందుకు దాడులు చేయిచడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై దాడులు నిర్వహించిన బాద్యులపై చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

## మనస్థాపంతో వ్యక్తి మృతి

**పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ గ్రామానికి చెందిన ఎంగ్రికాయల జగన్ (30)కు వారి అన్నదమ్ముల మధ్య ఒక పాత ఇల్లు ఉంది.అన్నదమ్ములు అట్టి ఇంటిని కూల్చివేసి వారి స్థలాల్లో ఎవరికి వారు కొత్త ఇల్లు నిర్మించుకున్నారు. అయితే జగన్‌కు తనకు ఉన్న స్థలంలో కొత్త ఇల్లునిర్మించు కోవడానికి డబ్బులు లేనందున ఇట్టి విషయాన్ని తన భార్యతో పలుమార్లు చెప్పి భాధపడుతుండేవారు. సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తనకు ఇల్లు కట్టుకునే విషయమై తన అన్న గోవిందుతో మాట్లాడి వస్తానని బార్యకు చెప్పి మరలా తిరిగిరాలేదు. ఈ విషయమై కుటుంబ సభ్యులు అందరు కలిసి వెతుకుతుండగా మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో వారి పొలం దగ్గర ఉన్న చింతచెట్టుకు జగన్ ఉరివేసుకొని మృతిచెందాడు. ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు లేక మనస్థాపంతో తన భర్త జగన్ మరణించాడని ఈ విషయంలో ఎవరిపై అనుమానంలేదని మృతుడి బార్య మౌనిక ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయం

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ కుమార్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం గాంధీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికే ఎంతో ప్రాధాన్యత కలిగిన పార్లమెంట్ ఎన్నికలు నిన్నటితో ముగిశాయని, ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి పోలింగ్ జరిగే రోజు బిజెపి గెలుపు కోసం కృషి చేస్తున్నామని, పగలు, రెయి ప్రచారంలో నిమగ్నమై,తమ వెంట ఉండి శ్రమించి కార్యకర్తలకు, బూత్ కోఆర్డినేటర్‌లకు, అధ్యక్షులు, డివిజన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతకు కృతజ్ఞతలుతెలిపారు. ముషీరాబాద్ రథసారథి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోకసభ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, జూన్ 4న బిజెపి విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకుంటామన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు

**-పరిశీలకులు,ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్**

**-సిసి కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ**

**-సాయుధ బలగాల పహారా -144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం,కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామ పరిధిలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు.ఆయా సెగ్మెంట్ల నుండి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరిచూసుకుని ,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూంలలో నియోజకవర్గాల వారీగా క్రమపద్ధతిలో అమర్చారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియాతో పాటు,అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేశారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక,వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ,వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహలు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఎలాంటి గందరగోళం, లోటుపాటుకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు.ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సిసి కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు.కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక,వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రతి కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ,అధికారులకు సూచనలు చేశారు.జూన్4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు.కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది రాకపోకలకు,అభ్యర్థులు ,ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.తాగునీరు ,విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్,ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు.స్ట్రాంగ్ రూమ్‌ల సీలింగ్ ప్రక్రియలో వికారాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,సహాయ రిటర్నింగ్ అధికారులు,తదితరులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌ల్లో 'ఈవిఎం'ల భద్రం

**-ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్**

**-రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ చేసిన వైనం**

**-స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడు అంచెల భద్రత ఏర్పాటు**

**-మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో జరిగిన 50.12శాతం పోలింగ్**



మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల ఈవిఎంలను హోలీమేరీ కళాశాలల్లోని స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి రాజకీయ పార్టీల,ఎజెంట్ల సమక్షంలో ఎన్నికల పరిశీలకులు ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ సీల్ చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి లోకసభ స్థానం ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఎన్నిక ప్రక్రియ పూర్తితో ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచ్చారు. మంగళవారం ఉదయం మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల ఈవిఎంలను ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన వాటిని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచి రాజకీయ పార్టీల, ఎజెంట్ల సమక్షంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్‌లు సీల్ చేశారు. అయితే సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఈవిఎంలను భద్రపరిచే కార్యక్రమం కొనసాగింది. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగ వీటిలో జిల్లాకు సంబంధించి ఐదు మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎం యంత్రాలను మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారంలో ఉన్న హోలీమేరి కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. అదే విధంగ ఈ ఎంపి పరిధిలోని ఎల్‌బి నగర్ నియోజకవర్గంకు సంబంధించి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌లో, కంటోన్మెంట్ నియోజకవర్గంకు సంబంధించి సికింద్రాబాద్ వెస్లీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవిఎంలను భద్రపరిచినట్లు వారు తెలిపారు. సోమవారం పోలింగ్ జరిగిన తరువాత రాత్రి వరకు ప్రక్రియ కొనసాగటంతో మంగళవారం ఉదయం అన్ని స్ట్రాంగ్ రూమ్‌లో వాటిని భద్రపరిచి సీల్ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగ వాటిని భద్రపర్చటం జరిగిందని వారు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24గంటల పాటు సిఆర్‌పిఎఫ్ పోలీసు బలగాలతో నిరంతరం పర్యవేక్షణ భద్రత ఉంటుందన్నారు. పోలీసు బందోబస్తు మధ్య కట్టుదిట్టమైన భద్రతతో ఈవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌ల వరకు తరలించి భద్రపర్చినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేయటం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్ట ర్ విజయేందర్‌రెడ్డి, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇక జూన్ 4వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) జరుగనుంది. అప్పటి వంకు ఈవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌ల్లో కట్టుదిట్టమైన భద్రత పర్యవేక్షణల మధ్య వాటిని భద్రపర్చనున్నారు.

**-మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో 50.12శాతం పోలింగ్..ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్**

మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో 50.12శాతం పోలింగ్ జరిగినట్లు మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగ పోలింగ్ పూర్తి వరకు జరిగిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్న పోలింగ్ శాతంను తెలియజేశారు. మేడ్చల్‌లో 57.2శాతం, మల్కాజ్‌గిరిలో 51.97శాతం, కుత్బుల్లాపూర్‌లో 49.1శాతం, కూకట్‌పల్లిలో 47.32శాతం, ఉప్పల్‌లో 47.91శాతం, ఎల్‌బి నగర్‌లో 46.11శాతం, కంటోన్మెంట్‌లో 50.34 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల పోలింగ్ పూర్తికి సంబంధించి ఓటింగ్ నమోదు శాతం సోమవారం రాత్రి ఆలస్యంగ వెలువడింది.

## తెలంగాణలో మోడీ నాయకత్వం బలపడుతుంది

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు**

**- డికె అరుణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : బిజెపి నేతలు**

**షాద్‌నగర్, మే 14, (ప్రభాతవార్త) :**
తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లిన నరేంద్రమోడీ పాలన కొరుకుంటున్నారని, రాష్ట్రంలో మోడీ నాయకత్వాన్ని కొరుకుంటున్నారని అందుకు ఉదహరణగా ఈ పార్లమెంట్ ఎన్నికలు నిలుస్తాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక ఏబీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, భూపాలచారి తదితర బీజేపీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డికె అరుణమ్మ గెలుపు తథ్యమని, అందుకు సహకరించిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నరేంద్రమోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, చాలా తక్కువ కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు. పార్టీలకు అతీతంగా బీజేపీకి ఓట్లు పడ్డాయన్నారు. ముఖ్యంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో మహిళలు, విద్యార్థులు, యువత ఇలా అన్ని వర్గాల వారి మద్దతు లభించిందని, అదేవిధంగా కొన్ని గ్రామాల్లో కారణాలు ఏమైనా గాని మైనార్టీ ఓట్లు సహితం బీజేపీ పడ్డాయని, ఇది చాలా శుభాసూచికమని వారు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి బీజేపీ పార్టీ కార్యకర్త, నాయకులు ఎంతో కష్టపడి పనిచేశారని మూడు అంచెల్లో ప్రచారం నిర్వహించి మంచి ఫలితాలను రాబట్టడం జరిగిందన్నారు. కార్యకర్తల కష్టానికి ప్రతిఫలంగా, శ్రీరాముని అనుగ్రహంతో పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి డికె అరుణ సుమారు 1లక్ష మెజార్టీతో గెలుపొందుతుందని వారు ఆశభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, 6నెలలుగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలపై ప్రజలు విశ్వసం కోల్పోయరని, దేశంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా మోడీ పాలన కొరుకుంటున్నారని అన్నారు. బీజేపీ పార్టీని ఆదరించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ గుప్త, సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, వంశీ, మనోహార్‌రెడ్డి, భూషణ్, కృష్ణయ్య, వెంకటేష్, శ్రీశైలం, ఋషికేష్, కొందుర్గు మండల మాజీ జడ్పీటీసీ మచ్చ సుధాకర్‌రావు, గూడెం స్వామి, కురుమయ్య అన్ని మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

# పాలమూరు గడ్డ...ఎవరిదో అడ్డా..

**-గెలుపుపై ఎవరి దీమా వారిదే -అంతు చిక్కని ఓటరు నాడి**

**-పాగా వేయాలని కాంగ్రెస్...మోడీ ఇమేజ్‌తో బిజెపి**

**-ఈ రెండు పార్టీల మధ్య బిగ్ ఫైట్**

**నందిగామ మే14,ప్రభాతవార్త :**
విలక్షణ తీర్పుతో ప్రత్యేకత చాటుకునే పాలమూరు గడ్డ ప్రజలు ఈసారి ఎవరికీ పట్టం కట్టనున్నారు.అనేది ఆసక్తికరంగా మారింది.రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న పాలమూరుపైనే అన్ని పార్టీలు దృష్టి సారించాయి.సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు పాలమూరు ప్రజలు ఎవరికి పట్టంకట్టనున్నారు.అనేది ఉత్కంఠంగా మారింది.విలక్షణ తీర్పుతో ప్రత్యేకత చాటుకొని పాలమూరులో ఎవరు విజయ దుందుబి మోగిస్తారో..ఎవరనేదానిపై జోరుగా చర్చ జరుగుతంది.కొందరు కోడిపందాలను మించిన ఎన్నికల బెట్టింగులు కూడా కడుతున్నారనే సమాచారం.మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటి చేసిన కాంగ్రెస్,బిజెపి మధ్యనే కొనసాగింది. కమలం,హస్తం మధ్య నువ్వా నేనా రీతిలో పోటిపడ్డాయి.ఈ రెండు కాంగ్రెస్,బిజెపి పార్టీలు తాజాగా పాలమూరు రాజకీయాలను రక్తి కట్టించాయని అంటున్నారు.ఓటరు తమ మనోగతాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేయడంతో అందరి దృష్టి ఈవీఎంలపైనే పడింది.పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి వేశారో తెలియకపోవడంతో రెండు పార్టీల వర్గీయులో మౌనం వహించక తప్పడం లేదు. మా అభ్యర్థి ప్రచారంలో ముందున్నారు.ప్రతి ఒక్కరిని కలిశారు.మా పార్టీ గెలుస్తుందని కొందరు..మా అభ్యర్థిని ప్రధాని మోడీ ఇమేజే గట్టెక్కిస్తుందని మరికొందరు.ఇలా ఏది ఏమైనా ఓటర్లు ఎవరిని గెలిపిస్తారో ..ఎవరిని ఓడిస్తారనే దానిపై అటు అభ్యర్థుల్లో ఇటు ఓటర్లలో ఉత్కంఠత నెలకొంది.

# ఘట్‌కేసర్‌లో తగ్గిన లోకసభ ఎన్నికల పోలింగ్

## -ఎండ, వలస ఓటర్ల దూరమే కారణం

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శాతం తగ్గింది. గత నవంబర్ 30న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల కంటే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తక్కువగా నమోదు అయ్యింది. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలలోని 37 పోలింగ్ బూత్‌లలో మొత్తం 41,956 మంది ఓటర్లు ఉండగా వీరిలో 24,268 మంది ఓటర్లు (57.84 శాతం) తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని 18 వార్డులలో 33 పోలింగ్‌బూత్‌లకు గాను మొత్తం 29,845 మంది ఓటర్లు ఉండగా 17,348 మంది (58.12శాతం) ఓటు వేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 62.35 శాతం పోలింగ్ నమోదు కాగా లోక్‌సభ ఎన్నికల్లో 58.12 శాతం ఓటింగ్ జరిగింది. ఘట్‌కేసర్ మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం పోలింగ్ జరుగగా లోక్‌సభ ఎన్నికల్లో 57.84 శాతం ఓటర్లు ఓట్లు వేశారు. ఎండల తీవ్రత, వలస ఓటర్లు తమ సొంత ఊళ్లకు ఓటు వేయడానికి వెళ్లడంతో ఇక్కడ పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడానికి కారణంగా చెబుతున్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ కేంద్రీయ విద్యాలయ బూత్ 320లో అత్యధికంగా 72.28 శాతం ఓటింగ్ జరుగగా అత్యల్పంగా ఘట్‌కేసర్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలోని 298 బూత్‌లో 47.28 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.కాగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని చాలా బూత్‌లలో అధికారులు, సిబ్బంది ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయలేదని పలువురు నాయకులు, ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ కేంద్రీయ విద్యాలయ పోలింగ్‌కేంద్రంలో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

## కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.డి.ఇబ్రహీం**

**షాద్‌నగర్, మే 14, (ప్రభాతవార్త) :** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఒక్క ఓటు దేశ భవిష్యత్తును మార్చుతుందని అలాంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా పార్టీ గెలుపుకై షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారథ్యంలో, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దిశనిర్దేశంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పనిచేశారని, వంశీ గెలుపును కోరుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని నిలబెట్టేవిధంగా గ్రామీణ స్థాయి నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు గత 45 రోజులుగా అలుపెరుగని ప్రచారం నిర్వహించారని ఆయన కొనియాడారు. 12 నుంచి 14 సీట్ల వరకు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా గెలుపొందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాలో వంశీ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

## పోలీసు బందోబస్తు మధ్య బ్యాలెట్ ఈవీఎంల తరలింపు



పాలమూరు యూనివర్సిటీలోని లైబ్రరీ హాల్‌లో ఈవీఎంలను భద్రపరిచిన అధికారులు

**కొడంగల్,మే 14ప్రభాతవార్త**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ముగియడంతో సీల్ వేసిన బ్యాలెట్ ఈవీఎంలను భారీ పోలీసు బందోబస్తు మధ్య జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్శిటిలోని లైబ్రరీ హాల్‌కు తరలించారు.కొడంగల్ నియోజకవర్గానికి సంబందించిన ఈవీఎంలను మంగళవారం ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో సీల్ చేసిన ఈవీఎంలను ప్రత్యేక పోలీసు బలగాల మధ్య మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యునివర్శిటికి తరలించారు.అనంతరం అక్కడే ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవినాయక్,ఎన్నికల పర్యవేక్షకుల సమక్షంలో పాలమూరు యునివర్శిటిలోని లైబ్రరీ హాల్‌లో భద్ర పరిచినట్లు తెలిపారు.కాగా జూన్ 4న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం దగ్గర ప్రత్యేక పోలీసులతో పటిష్ట నిఘా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కొడంగల్ తహశీల్దార్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపుకు కార్యకర్తల కృషి : ఎంపిపి

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:**
మల్కాజ్‌గిరి లోక్‌సభ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి రాజేందర్ పట్ల అన్ని వర్గాల ప్రజలు అనుకూలంగా ఎన్నికల్లో పని చేశారని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉండి అభ్యర్థి గెలుపు కోసం ఆహర్నిషలు శ్రమించారని ఆయన పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రత్యేక్షంగా ప్రజలతో సంబంధం కల్గి ఉండి తనతో పాటు అంకిత భావంతో బిజెపి సభ్యులు పని చేశారని తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, మోడీ నినాదంతో అన్ని వర్గాల నుంచి ఈటల రాజేందర్‌కు స్పందన వచ్చిందని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థిని గెలిపించడానికి గత నెలరోజులుగా కృషి చేసిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికలకు సంబంధించి ఫామ్ 17ఎ డాక్యుమెంట్స్ పరిశీలన



మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికలకు సంబంధించి ఫామ్ 17ఎ డాక్యుమెంట్స్‌కు ఎన్నికల పరిశీలకులు ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ పరిశీలన చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 14, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి లోకసభ స్థానంకు సంబంధించి ఫామ్ 17ఎ అండ్ ఎలక్షన్ డాక్యుమెంట్స్‌ను ఎంపి నియోజకవర్గ ఎన్నికల సాదారణ పరిశీలకులు ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ పరిశీలించి అభ్యర్థుల, ఎజెంట్ల సమక్షంలో స్క్రూటినీ మంగళవారం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఎజెంట్లు పాల్గొన్నారు.

## జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయంలో చోరి

**- గర్బగుడి తాళాలను విరగ్గొట్టిన దొంగలు**

**- వెండి కిరీటం ఇతర ఆభరాణాలు చోరి**



**యాలాల మే14,ప్రభాతవార్త :**
జుంటుపల్లి శ్రీ సీతారామ స్వామి ఆలయంలో చోరి జరిగింది.ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో జంటుపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయంలో మంగళవారం వెలుగు చూసింది.ఆలయ కమిటీ చైర్మన్,భక్తులు తెలిపిన వివరాల ప్రకార సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవరం సాయంత్రం తర్వాత ఆలయ పూజారీ ఎప్పటిలాగే పూజలు నిర్వహించి తాళాలు వేసివెళ్లిపోయారు.మరుసటి రోజు ఉదయం ఆలయ ఆవరణ శుభ్రం చేసేందుకు వచ్చినవారు ఆలయా ప్రధాన ద్వారం తాళాలు గుర్తిచారు.ఈ విషయాన్ని చైర్మన్ హన్మంతురావుతో పాటు యాలాల పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆలయంలో చోరి జరిగినట్లు నిర్ధారించారు.ఆలయ గర్భగుడిలో ఉన్న హన్మంతుని వెండి విగ్రహం చోరి జరిగినట్లు నిర్ధారించారు.రెండు హుండీలను ద్వంసం చేసిన దుండగులు నగదును అపహారించినట్లు గుర్తించారు.హుండీలు సుమారు రూ.40 వేల వరకు నగదు ఉండొచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.యాలాల ఎస్ఐ శంకర్ సంఘటన స్థలికి చేరుకొని దర్యాప్తు చేశారు.సిసి కెమెరా పుటేజీలను పరిశీంచారు.కమిటీ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుక్కదాడిలో పసికందు మృతి

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**
పసికందు సాయినాథ్ మరణ వార్త షాక్‌కి గురిచేసిందని ఆర్‌బిఓఎల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కుక్క దాడిలో మరణించిన పసికందు కుటుంబ సభ్యులు దత్తు ,లావణ్యలను శ్రీనివాస్ రెడ్డి ఓదార్చి మనోధైర్యం చెప్పారు.సాయినాథ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆర్‌బిఓఎల్ ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వీధి కుక్కల బెడద నుంచి తాండూరు నియోజకవర్గ ప్రజలని కాపాడాలని సంబంధిత అధికారులను కోరారు.మృతి విషయమైం విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవానలి పోలిసు అధికారులకి కోరారు.

# ఆశల పల్లకిలో !



-ఎవరి లెక్కలు వారివే !!
-ప్రధాన పార్టీల ధీమా
-హవా మాదేనంటున్న బిజెపి
-గెలుపు వాకిట్లో నిలుస్తామంటున్న కాంగ్రెస్
-సిట్టింగ్ సీటు పదిలమంటున్న మజ్లిస్
-ఎక్కువ స్థానాలు వస్తాయంటున్న బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త**

నువ్వా నేనా అన్నట్లు సాగిన త్రిముఖ పోరులో విజయం ఎవరిదనే చర్చ అన్ని పార్టీల్లో మొదలైంది. గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల్లో మూడు పార్టీలు ఫలితాల పట్ల ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గెలుపు ధీమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సమవుజ్జీగా నువ్వా.. నేనా విధంగా నిలబడిన కారణంగా గెలుపు వాకిట్లో ఉండవచ్చని బిజెపి అంచనా వేస్తోంది. నిశ్శబ్ద ఓటింగ్ సైతం తమకు అనుకూలించిందని బిజెపి చెబుతోంది ఇటు బిఆర్ఎస్ పార్టీ సైతం గ్రేటర్‌లో గాలి తమవైపే వీచిందంటున్నాయి.

**పూర్వ వైభవం కోసం..**

కాంగ్రెస్.. మళ్ళీ పూర్వ వైభవం సాధించేందుకు ఈసారి కూడా తీవ్రంగా శ్రమించింది. డిసెంబరులో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టాక ఒక్క ఎమ్మెల్యే ప్రతినిధ్యం లేని గ్రేటర్ హైదరాబాద్‌పై ఫోకస్ పెట్టారు. పలు పార్టీలకు చెందిన నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడమే కాకుండా లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దానం సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. తాజా ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థులకున్న ఆర్థిక, రాజకీయ బలం కలిసి 'చేయి' నిలిచే అవకాశాలున్నట్లు పోలింగ్ సరళిని బట్టి తెలుస్తోందని ఆపార్టీ నేతలు పేర్కొంటున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనితీరు పట్ల ఉన్న సానుకూలత, బిజెపి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ప్రచారాలకు తోడు గ్రేటర్‌లో ముస్లిం మైనార్టీలో మెజారిటీ ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడంతో కాంగ్రెస్‌కు సానుకూల పరిస్థితి స్పష్టంగా కనిపించిందని ఆపార్టీ నేతలు పేర్కొంటున్నారు.

**బలం పుంజుకున్న బీజేపీ ?**

మెజారిటీ ఎంపీ స్థానాలు తామే సాధించబోతున్నామని బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మోదీ ప్రచారం చేయడం కలిసి వచ్చిందని చెబుతున్నారు. ప్రధానిగా మోదీ మరోసారి కొనసాగాల్సిన అవసరాన్ని ప్రచారం చేశామని, యువత కూడా అనుకూలంగా స్పందించిందని చెప్పుకుంటున్నారు. మరోవైపు మొదటి నుంచి గట్టి పట్టున్న మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఓటర్లు బీజేపీని ఎంచుకున్నారని, ఈ విధంగా కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మోదీ, అమిత్‌షా, నడ్డా వంటి అగ్రనేతలంతా కదన రంగంలోకి దిగడంతో బీజేపీ బలం అనూహ్యంగా పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**అత్యధిక స్థానాలు మావే : బీఆర్ఎస్**

గ్రేటర్ పరిధిలో తమకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కాంగ్రెస్, బిజెపి పార్టీలు భావిస్తుండగా..మెజార్టీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని బిఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ గ్రేటర్ పరిధిలో మాత్రం ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని చెబుతున్నారు. కాగా, ముక్కోణపు పోటీలు జరిగితే మెజారిటీ సీట్లలో రెండో ప్లేస్ దక్కించుకునైనా ఉనికి నిలబెట్టుకోవాలని భావించిన బిఆర్ఎస్ ఆశలకు, క్రాస్ ఓటింగ్ భారీగా గండి కొట్టినట్లు చెబుతున్నారు. అయితే మల్కాజిగిరి, సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో ఆపార్టీ ఎమ్మెల్యేలు ఉండటం, సికింద్రాబాద్‌లో పార్టీ అభ్యర్థికి ప్రజల్లో ఎక్కువ ఆదరణ లభించడం కలిసివస్తాయని అంచనా వేస్తున్నారు.

**సిట్టింగ్ సీట్లపై మజ్లిస్ ధీమా..**

మజ్లిస్ పార్టీ సిట్టింగ్ సీటు హైదరాబాద్ లోక్‌సభ స్థానంపై ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి బిజెపి అభ్యర్థితో ప్రధాన పోటీ నెలకొంది. ఈ లోక్‌సభ పరిధిలోని పాతబస్తీ అసెంబ్లీ సెగ్మెంట్లు ఎంఐఎం ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తమకు కంచుకోట అయినప్పటికి బిజెపి నుంచి ప్రధాన పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినా తమ కంచుకోటపై అసదుద్దీన్ ఓవైసీ మరోసారి మజ్లిస్ జెండా ఎగురవేస్తారని ఆపార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నారు.పైగా మెజార్టీలో తగ్గేదిలేదంటూ ఆ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది.

## స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన మల్కాజిగిరి ఈవిఎం యంత్రాలు

**ఉప్పల్, మే 14 ప్రభాతవార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఓటింగ్ యంత్రాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కీసరలోని హోలీమేరి కళాశాల, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, వెస్లీ కళాశాలలో భద్రపరిచారు.మల్కాజిగిరి నియోజకర్గం జనరల్ అబ్జర్వర్ డా.ప్రియాంక శుక్లా, జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్,అధనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డి, రాజకీయ పార్టీల నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూమ్‌లను సిఆర్‌పిఎఫ్ పోలీస్ సిబ్బంది 24 గంటలు నిరంతర పర్యవేక్షణ ఉంటుందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి అసెంబ్లీ సెగెంట్లకు సంబంధించిన ఈవిఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య హోలీమేరి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచినట్లు తెలిపారు. అదే విధంగా ఎల్‌బినగర్ అసెంబ్లీకి సంబంధించిన ఈవిఎంల యంత్రాలను సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవిఎంలను వెస్లీ కళాశాలలో భద్రపరిచినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసి మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ల ఎఆర్‌ఒలు, పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ ప్రజలకు రుణపడి ఉంటా : నివేదిత

కంటోన్మెంట్,మే 14 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో నా గెలుపు కోసం సహాయ సహకారాలు అందించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సి.హెచ్.మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణా రావ్, బండారి లక్ష్మారెడ్డి, వివేక్, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఆకులరూప, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్యారసాని శ్యామ్‌కుమార్, రుణపడి ఉంటానని నివేదిత వ్యక్తం చేశారు.

# ఓవర్ టు స్ట్రాంగ్ రూమ్..

-పటిష్టబందోబస్తు మధ్య ఈవిఎంల తరలింపు
-స్ట్రాంగ్‌రూమ్‌లలో భద్రపరిచి జనరల్ అబ్జర్వర్ల సమక్షంలో సీల్
-సిఆర్‌పిఎఫ్, రాష్ట్ర బలగాలతో మూడెంచెల భద్రత
-సిసి కెమెరాలతో నిరంతరం నిఘా...జూన్ 4న కౌంటింగ్



స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, జనరల్ అబ్జర్వర్ పిఐ శ్రీవిద్య

**హైదరాబాద్, మే 14,ప్రభాతవార్త:** ఎన్నికలు ముగిసిన తర్వాత ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. జూన్ 4వ తేదీన ఓట్లలెక్కింపు చేపట్టనున్నారు ,ఓట్ల లెక్కింపుకు 19రోజుల సమయం ఉంది. దీంతో సోమవారం రాత్రి పోలింగ్ ముగిశాక భారీ బందోబస్తు మధ్య ఈవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఈవిఎంలను స్ట్రాంగ్‌రూంకు చేరడంతో పోలీస్ బందోబస్తు అక్కడికి మారింది. కౌంటింగ్ జరిగే వరకు ఎలాంటి అవాంఛనీయ సంగటలను జరగకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. స్ట్రాంగ్‌రూం వల వద్ద మూడంచెల భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు నిరంతరం పహారా కాస్తున్నారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి సంబంధించిన ఈవిఎంల మెషిన్లను డిఆర్‌సి కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్‌లలో సీల్‌వేసి భద్రపరచడం జరిగిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ పిఐ శ్రీవిద్య సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసి భద్రపరచడం జరిగిందని స్ట్రాంగ్ రూమ్‌లకు సిఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది 24గంటల నిరంతర పర్యవేక్షణ చేస్తారని అన్నారు.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారీగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చార్మినార్, యాకుత్‌పురా ,కోటి మహిళా పీజీ, డిగ్రీ కళాశాలలో గోషామహల్ ,అంబర్‌పేట్ జిహెచ్‌ఎంసి గ్రౌండ్‌లో మలక్‌పేట్ ,బండ్లగూడలోని ఆరోరా యూనివర్సిటీలో బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్, నిజాం కళాశాలలో చాంద్రయాన్‌గుట్ట అసెంబ్లీ సెగ్మెంట్, మాసాబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కార్వాన్ అసెంబ్లీ అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఈవిఎం యంత్రాలను స్ట్రాంగ్‌రూమ్‌లలో భద్రపరిచి సీల్‌వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో భద్రపరిచారు. అఆగే సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఈవిఎంలను వెస్లీకాలేజీ, సికింద్రాబాద్ నియోజకర్గ ఈవిఎంలను ప్రొఫెసర్ రాంరెడ్డి డిస్టెన్స్ ఎడ్యూకేషన్ సెంటర్ (ఓయూ), అంబర్‌పేట్ నియోజకవర్గం ఈవిఎంలను బర్కత్‌పురాలోని రెడ్డికాలేజీ, ముషీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను దోమల్‌గూడలోని ఏవీకాలేజీలో భద్రపరిచారు. అలాగే నాంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను మాసబ్‌ట్యాంక్‌లోని ఫైన్స్ ఆర్ట్ కాలేజీలో భద్రపరిచారు.

**కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత ఇలా ..**

స్ట్రాంగ్‌రూంలకు కేవలం ఒకే ద్వారాం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. రూమ్‌కు డబుల్‌లాక్ వేసి..ఒకటి ఇన్‌ఛార్జ్ వద్ద మరొకటి మేజిస్ట్రియల్ అధికారాలున్న అధికారి వద్ద ఉంచుతారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24గంటల సాయుధపోలీసులు ఉంచడంతో పాటు నిత్యం సిసి కెమెరాలతో పర్యవేక్షిస్తారు. స్ట్రాంగ్ రూమ్‌కు ఒడే మూడంచెల భద్రతలో తొలి అంచెలో (డోర్ దగ్గర )కేంద్ర సాయుధ బలకాలకు చెందిన వారు ఉంటారు. దీని కోసం కనీసం ఒకసెక్షన్ (13మంది) బలగాలు 24గంటలు అందుబాటులో ఉండేందుకు ఈప్లాటూన్ (39 మంది) ప్రత్యేకంగా కేటాయించారు. రెండో అంచెలో రాష్ట్ర సాయిధ బలగాలను మెహరించి స్టాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఐపిసిసిలోని నిఘా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు (సిసిసి) అనుసంధానించారు. అక్కడి దృష్యాలను ఎప్పటికప్పుడు ఇక్కడి సిబ్బంది పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్నారా!

-ఐతే అప్రమత్తంగా ఉండండి
-ముసుగు మాటున అగంతకుడు
-పట్టపగలే దోపిడీ, హత్యలు
-ఒంటరిగా ఉన్నప్పుడు అదును చూసి దాడి



**హైదరాబాద్, మే14, ప్రభాతవార్త:**

ఇంట్లో ఒంటరిగా ఉన్న వ్యక్తిపై అకస్మాత్తుగా ముసుగు మనిషి నుంచి దాడి జరుగుతుంది. ఏం జరిగిందో తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఈ దుర్ఘటనలో గాయాలు తగులుతాయి, ప్రాణాలు పోతాయి, విలువైన వస్తువులు పోతాయి. స్త్రీల విషయంలో మానభంగం జరిగే అవకాశాలు ఉంటాయి. పొరపాటున తలకు దెబ్బ తగిలితే మతిస్థిమితం తప్పే ప్రమాదముంది. ఒంటరి స్వేచ్ఛ ఇలా ఎన్నో అనర్థాలకు దారితీసే అవకాశం ఉందని వివిధ దుర్ఘటనలలో పలు మార్లు నిరూపితమైంది. అటువంటి ఘటనలే నగరంలో ఇటీవలె మరోసారి సంభవించాయి. వాటి పరిణామాల్లో ఒకటి హత్య అవగా, మరోటి దొంగతనం. నగరంలో స్థానికంగా ఉండే సామాన్యులకు వివిధ సందర్భాల్లో పోలీసులు పలు రకాల జాగ్రత్తలు చెబుతారు. ఇటీవలె నగరం నుంచి తమ స్వస్థలాలకు ఓట్లు వేయడానికి వెళ్ళే ఓటర్లను ఉద్దేశించి తాళాలు వేసిన ఇళ్ళకి కన్నం వేసే దొంగల విషయంలో వివిధ సూచనలు చేసి, ఎన్నో ప్రాంతాలలో అర్ధరాత్రుళ్ళు పెట్రోలింగ్ పెంచిన పోలీసులు, ఇంట్లో ఒంటరిగా ఉండబోయేవారికి కూడా భద్రా సూచనలిచ్చారు. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు, లేదా తాము రాబోయే కొద్దిరోజులు తమ ఇంట్లో ఒంటరిగా ఉంటామనుకుంటే అప్రమత్తంగా ఉండాలని, మహిళలు ఈ విషయంలో మరింత ఖచ్చితంగా ఉండాలని పోలీసు శాఖవారు సూచిస్తున్నారు. గత నెల వాటర్ ప్యూరిఫైయర్, వాషింగ్ మెషిన్, ఫ్రిజ్, ఏసీ వంటివి రిపేర్ చేసేందుకు వివిధ టెక్నీషియన్లు కస్టమర్ల ఇళ్ళకు వెళ్తారని, వారికి నేరాలు చేసే ఆలోచన ఉండవచ్చని, అపరిచిత వ్యక్తులను ఇంట్లోకి రానిచ్చేటప్పుడు సాధ్యమైనంత వరకూ ఇంట్లో ఒంటరిగా ఉండకుండా చూసుకోవాలని చెబుతున్నారు. దొంగలు తిరుగుతారనే అనుమానం ఉన్న ప్రాంతాల వివరాలను తమకు తెలిపితే, ప్రజల రక్షణ మేరకు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ పెంచుతామని పోలీసుశాఖ వారు తెలిపారు.

**ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంది :**

ఇంట్లోని ఒంటరి మహిళ ఉంటుందని ముందుగానే రెక్కీ వేసి తెలుసుకున్న ఒక ముసుగు దొంగ పట్టపగలే ఆమె ఇంట్లోకి దూరి దొంగతనానికి పాల్పడ్డాడు. ముందస్తు సమాచారం ఉండడంతో అదును చూసి ఆమె ఇంట్లోకి దూరి బెదిరించిన ఒక ముసుగు దొంగ, తన పథకం ప్రకారం బంగారు నగలను అపహరించుకుపోయాడు. వివరాల్లోకి వెళ్తే, మేడ్చల్ మల్కాజ్ గిరి ప్రాంతంలోని ఎస్ఎల్ఆర్ వెంచర్ అనే గేటెడ్ కమ్యూనిటీలో గల ఇంట్లో ఒక మహిళ ఒంటరిగా ఉన్న సమయంలో అనూహ్యంగా ముసుగు దొంగ చొరబడ్డాడు. అనంతరం ఆమెను కత్తి చూపించి బెదిరింపుకి దిగాడు. ఆమె ప్రతిఘటిస్తుందనే అనుమానంతో దాడి చేసి చప్పుడు చేయవద్దని హెచ్చరించాడు. అనంతరం ఆమె నగలను అపహరించుకుని పరారయ్యాడు. కాసేపటికి బయటకెళ్ళిన ఆమె ఇంట్లో వాళ్ళు తిరిగి రావడంతో, వారి సాయం తీసుకుని మేడ్చల్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు వారు కేసుని నమోదు చేశారు. దొంగతనం జరిగిన సమయంలో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటుందని తెలిసీ పథకం పకారం ఆ దొంగ చొరపడ్డాడనీ, ముసుగు వేసుకోవడం వల్ల అతడు బాధితురాలికి తెలిసిన వాడే అయ్యుంటాడనీ, అతడి ముఖం తెలియకుండా జాగ్రత్త పడ్డాడనీ పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమేరాల ఫుటేజిలో ముసుగు దొంగ ఉన్న ఫుటేజితో పాటు, బాధితురాలితో కుటుంబీకులకూ, సన్నిహితులకూ, తెలిసినవారికీ గల సంబంధాలు, మనస్పర్థల దృక్కోణంలో విచారించారు. ఒంటరిగా ఉన్న ఆడవారు అప్రమత్తంగా ఉండాలనీ, ఇటువంటి ఘటనల్లో మానభంగం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని, మహిళల వద్ద తమకు ఆపద సమయంలో, ఇహ తప్పదనే పరిస్థితి సంభవించినపుడు ఉపయోగించడానికి పెప్పర్ స్ప్రే వంటివి నిరంతరం ఉండాలని పోలీసులు సూచించారు.

**సాయంత్రం హత్య:**

ఇంట్లో ఒంటరిగా ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పై ముసుగు వేసుకుని వచ్చిన అగంతకుడు ఇనప రాడ్‌తో దాడి చేసి హతమార్చిన ఘటన ఇటీవలె యూసుఫ్‌గుడా ప్రాంతంలో చోటు చేసుకుంది. దాడి జరిగిన అనంతరం, అవతలి వ్యక్తి చనిపోయాడని నిర్ధారించుకున్న నిందితుడు మృతదేహంపై ఎర్ర మిరపకాయల కారం, పసుపు చల్లి తగిన ఆనవాళ్ళు దొరక్కుండా చేశాడు. ఆనవాళ్ళు దొరక్కుండా హత్యకు ఉపయోగించిన రాడ్‌తో పరారయ్యాడు. హత్యకు గురైన కె.రవికుమార్ యూసుఫ్‌గుడా ప్రాంతంలో గల కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్‌లో భార్య, కూతురుతో కలిసి ఉంటున్నాడు. హత్య జరిగిన రోజు సాయంత్రం రవికుమార్ భార్య కూతురిని తీసుకుని పార్క్‌కి వెళ్ళగా రవికుమార్ ఒక్కడే ఒంటరిగా ఇంట్లో ఉన్నాడు. ఆమె తిరిగి వచ్చి చూసేసరికి తన భర్త మంచంపై నెత్తురోడుతూ ఒంటిమీద పసుపు, కారాలు జల్లబడి విగతజీవిగా పడున్నాడు. ఆ విషాద దృశ్యాన్ని చూసిన మృతుడి భార్య తక్షణమే స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో, క్లూస్ టీమ్‌తో సహా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రైమ్ సీన్‌లో హంతకుడి వేలిముద్రలు, బూట్ల పాదం ముద్రలు(ఫుట్‌ప్రింట్స్), దాడిలో జరిగిన పెనుగులాటలో మారిన వస్తువులు తదితర ఆధారాలు సేఖరించిన పోలీసులు హంతకుడు ముఖం కనిపించకుండా మాస్క్, టోపీ ధరించినట్లుగా సీసీటీవీ ఫుటేజిని గమనించి గుర్తించారు. వరుస నేరాలు సంభవిస్తున్న ఈ క్రమంలో పోలీసులు వివిద నేరాలపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. నగరంలో ప్రతీరోజూ వివిధ కోణాల్లో నేరాలు జరుగుతున్నాయనీ, విద్యార్థినులు, మహిళలూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆకతాయిల అల్లర్లు, ఇతరత్రా ఎటువంటి వేదింపులైనా ఎదురైతే 1 0 0 కి గానీ, 0 4 0 – 2 7 8 5 2 3 5 5 కి గానీ డయల్ చేసి తక్షణమే సమాచారం అందించమన్నారు. అంతే కాకుండా నగర షీటీమ్ వాట్సాప్ నెంబర్ 9 4 9 0 6 1 6 5 5 5 కు నేర సమాచారాన్ని అందించడం వల్ల తక్షణమే పోలీసులు స్పందించి అప్రమత్తమవుతారని తెలియజేశారు.

## ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త:** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో 24 సంవత్సరాలుగా పనిచేస్తున్న నాన్–రెగ్యులరైజ్‌డ ఉద్యోగుల సేవలు అన్ని కేడర్‌లకు 510 జివొను వర్తింప జేయాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోగులకు విశేషమైన సేవలు అందిస్తున్నారని, వీరి సేవలను వినియోగించుకుంటున్న ప్రభుత్వం మాత్రం క్రమబద్దీకరించేందుకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఎన్‌హెచ్‌ఎంలో 17, 541 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా వివిధ క్యాడర్‌లలో పనిచేస్తున్నారని, అన్ని క్యాడర్‌లకు 510 జివొ వర్తింపజేసి న్యాయం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## అప్పు తీసుకున్న వ్యక్తిపై దాడి

### -వెంగళ్‌రావు నగర్‌లో జరిగిన ఘటన

**హైదరాబాద్, మే14, ప్రభాతవార్త:** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమన్నందుకు అప్పులవాడిపై కత్తితో దాడి చేసిన ఘటన బల్కంపేట ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, సనత్‌నగర్ ప్రాంతంలో నివసించే ఖలీమ్, అదే ప్రాంతంలో ప్రింటింగ్ ప్రెస్ నడిపే మహ్మద్ అహ్మద్ ఖాన్‌తో కలిసి సోమవారం అర్ధరాత్రి టీ తాగేందుకు అమీర్‌పేట ప్రాంతానికి వెళ్ళాడు. మార్గ మధ్యలో బీకే గుడా పార్కు, బల్కంపేట ప్రాంతం వద్ద కూరల మార్కెట్‌లో నిమ్మకాయల వ్యాపారం చేసే అమీన్‌ను కలిశాడు. నిమ్మకాయల వ్యాపారి అమీన్ గతంలో ఖలీమ్ వద్ద రూ.5వేలు అప్పుగా తీసుకున్నాడు. అతడిని తీసుకున్న అప్పు ఎప్పుడిస్తావని ప్రశ్నించడంతో ఇద్దరి మధ్యా ఘర్షణ చోటు చేసుకుంది. గొడవ సర్దుమణిగాకా, ఖలీమ్ తన మిత్రుడితో ద్విచక్రవాహనంపై తిరిగి వెళ్ళిపోతుండగా, కోపోద్రిక్తుడైన అమీన్ ఖలీమ్, అహ్మద్‌ఖాన్‌లపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ప్రింటింగ్ ప్రెస్ యజమాని అహ్మద్‌ఖాన్‌కు గాయాలవ్వగా, ఆసుపత్రికి తరలించారు. దాంతో నిందితుడు పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

**పెట్రోల్ ట్యాంకర్ పేలిన సంఘటనలో స్క్రాప్ వ్యాపారి మృతి**

**చార్మినార్,మే 14 ప్రభాతవార్త :** పాతబస్తీ మొగల్‌పుర అస్లాం ఫంక్షన్ హాల్ వద్ద ఆదివారం సాయంత్రం బుల్లెట్ వాహనం పెట్రోల్ ట్యాంకర్ పేలిన సంఘటనలో మరో వ్యక్తి మంగళవారం మృతి చెందాడు.ఈ సంఘటనలో పది మందికి గాయాలు అయ్యాయి.అస్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొగల్‌పుర ప్రాంతాని కి చెందిన మహ్మద్ నదీం సోమవారం ఉదయం మృతి చెందిన విషయం విధితమే.కాగా పాతనగరం జహానుమా వాటర్ ట్యాంకర్ ప్రాంతానికి చెందిన షౌకత్ అలీ (42) అస్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని భవానీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం..జహానుమాకు చెందిన షౌకత్ అలీ స్క్రాప్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు.షౌకత్ అలీకి భార్య,నలుగురు పిల్లలు కలరు.పాతబస్తీ మొగల్‌పుర అస్లాం ఫంక్షన్ హాల్ వద్ద ఆదివారం సాయంత్రం బుల్లెట్ వాహనం పెట్రోల్ ట్యాంకర్ పేలటంతో మంటలు వచ్చాయి.మంటలను ఆర్పుతున్న సమయంలో పెట్రోల్ ట్యాంకర్ పేలటంతో షౌకత్ అలీకి తీవ్ర గాయాలు అయ్యాయి.చార్మినార్ సమీపంలోని అస్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షౌకత్ అలీ మంగళవారం మృతి చెందాడు.పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం షౌకత్ అలీ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.గాయ పడిన పది మందిలో ఇప్పటి వరకు మహ్మద్ నదీం,షౌకత్ అలీలు మృతి చెందారు.అబ్దుల్ రహీం అనే వ్యక్తి పరిస్థితి ఆంధోళనకరంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ కేసును భవానీనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సొంతూర్లకు వెళ్లి తిరిగి నగరబాట పట్టిన ప్రజలు

### - ప్రయాణికులతో కిక్కిరిసిన మెట్రో రైళ్లు



**హైదరాబాద్ మే 14 ప్రభాతవార్త**

హైదరాబాద్ మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగిరావడంతో మెట్రోలో రద్దీ పెరిగింది. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి మియా పూర్ వైపు రైళ్లలో ఎక్కువ మంది ప్రయాణించారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. కాని, మంగళవారం 5.30 నుంచే రాకపోకలు మొదలయ్యాయి.రద్దీని దృష్టి లో పెట్టుకుని అధికారులు అరగంట ముందుగానే సర్వీసులను ప్రారం భించారు. దీంతో మెట్రో రద్దీగా మారింది. రైలు రావడమే ఆలస్యం బోగీలన్ని నిండిపోయాయి. రద్దీ దృష్ట్యా మరిన్ని ట్రిప్పులు నడిపారు.

## అందం చదువు ధనం లేకున్నా అమ్మ అమ్మే

### -విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి



భారతీయం' సత్యవాణికి 'మాదిరాజు వరలక్ష్మి' స్మారక పురస్కారాన్ని అందించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:** అందం, చదువు, ధనం ఇవేవి లేకున్నా ప్రతి వారికీ వారి 'అమ్మ అమ్మే' నని 'అమ్మ ప్రేమ'కు కొలమానం లేదని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. మంగళవారం అభినందన సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవాని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా 'మాతృవందనం' వేడుకలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త 'భారతీయం' సత్యవాణికి 'మాదిరాజు వరలక్ష్మి' స్మారక పురస్కారాన్ని అందించి గౌరవించగా ప్రఖానయత గాయకుడు డి.వి.మోహనకృష్ణ మాతృమూర్తి డి.కుసుమకు ప్రముఖ గాయనీ విజయలక్ష్మి మాతృమూర్తి సుగుణకు 'మాతృవందనం' పేరితో పురస్కారాన్ని అందించారు. డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో అమ్మకే తొలి ప్రాధాన్యం అని, 'మాతృదేవోభవ' తర్వాతే పితృదేవోభవ అంటారని గుర్తు చేశారు. డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మదర్స్‌డే ప్రత్యేకంగా లేదని, ప్రతి రోజు అమ్మఉ ప్రేమించడం సంస్కారం అని అన్నారు. పొరుగుదేశాల నుంచి వచ్చిన సంస్కృతి అయినా సంస్కారంగాచేసుకోవడం మంచిదే కదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, మాదిరాజు విజయానంద కృష్ణ, మాదిరాజు మధుసూదన్‌రావు, జె.ఇందిరా విజయ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు, ప్రముఖ గాయకుడు 'ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్' ధనుంజయ్‌చే 'అమృత మూర్తి అమ్మ' పేరుతో సినీ సంగీత విభావరి అద్భుతంగా సాగింది.

# గతం కంటే కొంచెం మెరుగ్గా ...

-2019తో పోలిస్తే గ్రేటర్‌లో పెరిగిన పోలింగ్ శాతం
-హైదరాబాద్ 48.48, సికింద్రాబాద్ 49.04శాతం

**హైదరాబాద్, మే 14,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో గ్రేటర్ పరిధిలోని హైదరాబాబాద్, సికింద్రాబాద్,పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్ శతం గతంలోకంటే కొంచెం మెరుగ్గా నమోదైంది. కానీ యాభై శాతాన్ని మించలేకపోయింది. అలాగే మల్కాజ్‌గిరి,చేవేళ్లలో యాభైశాతానికి మించి పోలింగ్ నమోదైంది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం కలిసి 48.48 శాతం పోలింగ్ నమోదు కాగా...సికింద్రాబాద్ పరిధిలో 49.04శాతం నమోదైంది. అలాగే మల్కాజ్‌గిరిలో 50.12శాతం నమోదు కాగా చేవెళ్లలో 55.45శాతం నమోదైంది. అయితే 2019 ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే హైదరాబాద్ పార్లమెంట్‌లో 45.18 శాతం నమోదుకాగా ...సికింద్రాబాద్‌అసెంబ్లీలో 41.89 నమోదైంది. అలాగే మల్కాజ్‌గిరి 49.40 నమోదు కాగా, చేవేళ్లలో 53.18 శాతం నమోదైంది. అప్పుడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ రాష్ట్రంలోనే చివరి స్థానంలో నిలిచింది.

**నియోజకవర్గాల వారీగా..**

మలక్‌పేట్ -42.76శాతం, కార్వాన్ 51.23శాతం, గోషామహల్ 54.72శాతం, చార్మినార్ -48.53శాతం, చాంద్రాయణగుట్ట -49.15శాతం, యాకుత్‌పురా -43.34శాతం, బహదూర్‌పురా -50.07శాతం నమోదుకాగా మొత్తంగా 48.48 నమోదైంది. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని ముషీరాబాద్ -49.09, అంబర్‌పేట్ -51.65, ఖైరతాబాద్–50.28,జూబ్లీహిల్స్ -45.69,సనత్‌నగర్ -49.45, నాంపల్లి -46.55, సికింద్రాబాద్ 52.48 శాతం నమోదుకాగా మొత్తంగా 49.04గా నమోదైంది.



ఆలయ కార్యనిర్వాహణాధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## కోళ్లు, మేకలు కోసే టెండర్‌ను రద్దు చేయండి

### ఆలయ కార్యనిర్వాహణాధికారికి రజక సంఘం వినతి

**హుస్నాబాద్, మే 14, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో కోళ్లు, మేకలు కోసే టెండర్ తమకు కాకుండా అధికారులు ఇతరుకు కేటాయించిన నేపథ్యంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ టెండర్‌ను వెంటనే రద్దు చేసి రజక సహకార సంఘానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆలయ కార్యనిర్వాహణాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి దేవాలయ ఆవరణలో సంఘం సభ్యులు మాత్రమే కోళ్లు, మేకలు కోస్తూ ఉపాధి పొందుతున్నామని, కానీ ప్రస్తుతం ఈ టెండర్‌ను తమ సంఘానికి కాకుండా ఇతరులకు కేటాయించడంతో తాము ఉపాధి కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఇతరులకు ఇచ్చిన టెండర్‌ను రద్దు చేసి తమ సంఘానికే టెండర్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో రజక సంఘం నాయకులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో భగీరథ జయంతి ఉత్సవాలు



శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న భక్తులు

**సిర్గాపూర్, మే 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖుబారక్‌పూర్ గ్రామంలో శ్రీభగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు సగర సంగం ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల సగర సంగం అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ జెండాను ఆవిష్కరించి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాబు, పండరి, దత్తు, వితలఖ. రామకృష్ణ, భీమయ్య, రాములు, జ్ఞానేశ్వర్, నాందేవ్, రాజు, హమ్మయ్య, మాజీ సర్పంచ్ మధుసూదన్, యూత్ అధ్యక్షులు ఆనంద్‌కుమార్ ఉన్నారు.

**అంబాజీపేటలో...**

**చిన్నశంకరంపేట, మే 14, ప్రభాతవార్త:** భగీరథ మహర్షి పట్టుదల అందరికి సూర్పిదాయకమని సాగర సంఘం సభ్యులు అన్నారు. మండల పరిధి అంబాజీపేట గ్రామంలోని సాగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం భగీరథుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాబు, బాబు,ద్యాప బాలకిషన్, ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**




భగీరథ మహర్షికి పూజలు నిర్వహిస్తున్న సగర సంఘం సభ్యులు

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 14, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను స్థానిక సగర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిత్తారమ్మ దేవాలయంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 200 మంది సగరులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా పట్టణంలోని పలువురు మహనీయులు స్వామి వివేకానంద, బీఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలు వేశారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తు సగర మాట్లాడుతూ భగీరథుడు ఘోర తపస్సు చేసి గంగను దివి నుండి భువికి తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామారపు యాదగిరి సగర, పట్టణ సగర సంఘం రెండు బెడల అధ్యక్షులు దేశాయిపేట నాగభూషణం సగర, మర్కు భూమయ్య సగర, సంఘ బాధ్యులు దోమకొండ పెద్ద సిద్దరాములు సగర, చిన్న సిద్దరాములు సగర, రామారపు రమేష్ సగర, రామారపు సత్తయ్య సగర, మర్కు అజేష్ సగర, మర్కు నర్సిలు, సగర, మర్కు కిష్టయ్య సగర, దోమకొండ శ్రీనివాస్ సగర, మెక్కొండ గంగాధర్ సగర, దేశాయిపేట మహేష్ సగర, రామారపు ఎల్లం సగర, మర్కు భూపాల్ సగర, రేవెళ్లి సురేష్ సగర, వెన్నెల కిరణ్ సగర, దోమకొండ పెద్ద శ్రీనివాస్ సగర, దేశాయిపేట శ్రీనివాస్ సగర, పోశాల్ సగర, బిక్షపతి సగర, మర్కు శ్రీధర్ సగర, దోమకొండ చిన్న నగేష్ సగరతో పాటు సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు సన్మానం

**మునిపల్లి, మే 14, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన ఎస్ఎస్‌సి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన 8 మంది విద్యార్థులకు మంగళవరం ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామస్థులతో పాటు తల్లిదండ్రులు అభినందించి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎంపిటిసి సభ్యుడి కుమరుడు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరి ఉద్యోగి జి పాండు ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట లక్ష్మారెడ్డి, ఓడిఎప్ పాండు, మాజీ జడ్పీటిసి పెంటయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నర్సింలు, భాస్కర్, కనకరాజు, మారుతి, మహిపాల్, ఏసయ్య, విఠల్, మల్లేశం, సింగితం అంబన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్స్ డే

**నారాయణఖేడ్ టౌన్, మే 14, ప్రభాతవార్త:** అంతర్జాతీయ నర్స్ దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నర్స్ డేకు పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొని ఆసుపత్ర సిబ్బందిక నర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, ఆసుపత్రి సబ్బంది పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్స్ డేలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

# 16 నుంచి నల్లపోచమ్మ జాతర మహోత్సవాలు

**మనూర్, మే 14, ప్రభాతవార్త:**

ఈనెల 16వ తేదీనుంచి మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ 7 వారాల జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రతి గురువారం ఆలయంలో జాతర మహోత్సవాలు నిర్వహిస్తారన్నారు. ఉత్సవాలను పుష్కరించుకుని ఈ నెల 15న గణపతి పూజ,ధ్వజారోహణం, స్వస్తి పుణ్యావచనం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16న జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి గురువారం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహిస్తారన్నారు. జాతర మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 23, 30, జూన్ 6, 13, 20తారీఖులలో ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, జాతర ముగింపు రోజైన జూన్ 27న అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించున్నట్లు వివరించారు.



ముస్తాబైన బోరంచ నల్లపోచమ్మ ఆలయం(ఇన్‌సెట్‌లో ఆలయంలో కొలువున్న నల్లపోచమ్మ అమ్మవారు)

ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకునే భక్తులు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### -ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు దన్యవాదాలు తెలిపిన అభ్యర్థులు

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 14, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రధాన అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేసిన ఓటర్లకు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు వేరు వేరుగా దన్యవాదాలు తెలుపటం జరిగింది. మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లకు వారు వేరువేరుగా దన్యవాదాలు తెలియజేశారు. అయితే మల్కాజ్‌గిరి ఎంపి స్థానానికి 22మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. అయితే వీరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులుగ ఉన్న ఈటల రాజేందర్ (బిజెపి), పి.సునీతామహేందర్‌రెడ్డి (కాంగ్రెస్), రాగిడి లక్ష్మారెడ్డి (బిఆర్ఎస్)లు ఎవరి వారే తమ గెలుపుపై ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రధానంగ నరేంద్రమోదీ సుస్థిరత పాలన కోసం మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ ప్రజలు బిజెపికి ఆదరణ చూపారని గెలుస్తున్నామని బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమాను వ్యక్తం చేశారు. అదే విధంగ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాలన, ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చూసి ప్రజలు ఆదరించారని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపిగా గెలిపించటానికి ప్రజలు ఉత్సాహంగ ఓట్లు వేశారని గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు, మాజీ సిఎం కేసిఆర్ పాలన చూసి బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించారని ఈ ఎన్నికల్లో గెలుపు బిఆర్ఎస్‌దేనని మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ధీమాను వ్యక్తం చేశారు.

**..శామీర్‌పేట ఉమ్మడి మండలంలోనూ..**

మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో ప్రధానంగ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు గట్టి పోటీ పడ్డారు. 22మంది అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ మూడు పార్టీల వారు గట్టి పోటీ నిచ్చారని చెప్పవచ్చు. ఎక్కువ గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొందని పోలింగ్ సరళిని బట్టి స్పష్టంగ కనిపించింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ ఉండాలన్న ధీమాతో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాలన చూసి పార్టీ అధికారంలో ఉన్నామన్న ధీమాతో ఉండి ఆయా పార్టీల నాయకులు గెలుపుపై ధీమాతో పనిచేసినట్లు స్పష్టం అవుతుంది. ఇక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం గతంలో మాజీ సిఎం కెసిఆర్ పదేళ్ల పాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేశారన్న గెలుస్తామన్న ధీమాను ఆ పార్టీ నాయకులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తే కొన్ని గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య, మరి కొన్ని గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ కనిపించిందని చెప్పవచ్చు. మరి కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల వారు పోటీ పడినట్లు కనిపించింది. ఈ ఎన్నికలను ఆయా పార్టీల వారు నాయకులు, కార్యకర్తలు సాదారణంగ తీసుకుని పనిచేసినట్లు కనిపిందించి. గత ఎమ్మెల్యే ఎన్నికల కన్నా ఈ ఎంపి ఎన్నికలు అంతగా చాలంజ్‌గ కాకుండ ప్రతి పార్టీ నాయకులు సాదారణంగ తీసుకుని పనిచేశారు. తమ పార్టీకే ఎక్కువగా ఓట్లు పోల్ జరిగినట్లు ఎవరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు వారి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశామని ధీమాలో ఉన్నారు. అయితే కొన్ని గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యగట్టి పోటీ జరిగినట్లు, మరి కొన్ని గ్రామాల్లో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగినట్లు పరిస్థితిని బట్టి స్పష్టంగ కనిపించింది. అయితే కొన్ని గ్రామాల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు, బిజెపికి ఎక్కువ శాతం, కాంగ్రెస్ పార్టీకి కొంత శాతం క్రాస్ ఓటింగ్ జరిగినట్లు పలు రాజకీయ పార్టీల నాయకులు చాలా గ్రామాల్లో భావిస్తున్నారు. గెలుపుపై మాత్రం బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఎవరికి వారే ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల పోలింగ్ 50.12శాతం ఓట్లు మాత్రమే పోల్ కావటం కూడ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠతగ కనిపిస్తుంది. అయితే గ్రామీణ ప్రాంతం మేడ్చల్ నియోజకవర్గంలో 57.2శాతం ఓట్లు పోల్ కావటం, మిగతా ఆరు పట్టణ నియోజకవర్గాల్లో మాత్రం 52శాతంకు తక్కువగానే పోల్ కావటం జరిగింది. మరీ ఎన్నికల ఫలితాలు ఎవరికి అనుకూలిస్తాయన్న విషయం అంతట చర్చనీయాంశంగ మారింది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనుంది. అప్పటి వరకు ఎన్నికల ఫలితాలపై చర్చలు కొనసాగనున్నాయని చెప్పవచ్చు.

# విచ్చలవిడిగా డబ్బులు పంపణీ..అక్రమ మద్యం అమ్మకాలు

### -అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలం
### -నిఘా బృందాలు, పోలీసుల పనితీరుపై విమర్శలు

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:**

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలంలో విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ జరిగినా అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల వచ్చాయంటే ఓటర్లను ప్రలోభపెట్టడానికి రాజకీయపార్టీలు వివిధ రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. ప్రతిసారి ఏదో ఒక ఎన్నికలు వస్తుండటం, డబ్బులు, మద్యం పంపిణీ చేయడం సర్వ సాధారణమైపోయింది. ఈనెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికలకు రెండు రోజుల ముందు నుంచే కాలనీలు, గ్రామాల్లో ఆయా పార్టీల కార్యకర్తలు తమ అభ్యర్థుల ఆదేశాల మేరకు డబ్బుల పంపిణీ చేశారు. మద్యం, కల్లు దుకాణాలు, బార్లు 48 గంటల మందుగానే మూసి వేసినా లిక్కర్ అమ్మకాలు జోరుగా జరిగాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో బెల్టుషాపులో విచ్చలవిడిగా లిక్కర్ విక్రయాలు జరిగాయి. కొండాపూర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీలో పోలీసులు బెల్టుషాపులో మద్యం పట్టుకొని కేసులు పెట్టినప్పటికి లిక ్కర్ అమ్మకాలు మాత్రం ఆగలేదు. ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం లక్షల రుపాయలు వ్యయం చేసి వాహనాలను, విడియో కెమెరాలను అద్దెకు తీసుకొని అధికారులకు విధులు అప్పగించినప్పటికి వారి పనితీరు నామమాత్రం మారింది. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసినా, మద్యం అందించినా ఎక్కడ కూడా ఎన్నికల నిఘా బృందాలు పట్టుకున్న దాఖలాలు లేవు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు ఏసీ కార్లలో తిరుగుతూ అభ్యర్థులు, నాయకులు సభలు, ర్యాలీలు నిర్వహించిన సమయంలో నామమాత్రం పరిశీలించి వెళ్లారు. రాత్రి, పగలు గ్రామాల్లో ఓటర్లకు రూ. 500 నుంచి వెయి ్య రుపాయల వరకు డబ్బులు పంపిణీ చేసినా నిఘా బృందాలు, స్థానిక పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికల ముందు వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు వ్యాపారులు, ప్రజలు తమ తమ సొంత పనుల మీద డబ్బులు తరలిస్తుండగా పట్టుకొని జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అప్పగించడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డబ్బులు పంపిణీ చేసిన పార్టీల అభ్యర్థులు, నాయకుల, కార్యకర్తల ఇళ్ల, కార్యాలయాలపై నిఘా పెట్టకుండా పోలీసులు సామాన్య ప్రజలను తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురి చేశారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజల వాహనాలను, డబ్బులను పట్టుకోవడం తప్ప రాజకీయ పార్టీల అభ్యర్థులు, నేతలు డబ్బులు తరలించినా, పంపిణీ చేసినా నిఘా బృందాలు అరికట్టడంలో విఫలం అయ్యాయి. ఎన్నికలకు ఒక రోజు ముందు గ్రామాల్లో అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించి మద్యం, డబ్బుల ప్రవాహానికి అడ్డుకట్ట వేయాల్సి ఉండగా ఆదిశగా చేపట్టిన నియంత్రణ చర్యలు కనిపించలేదు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

**శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రత్యేక పూజల తరువాత భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. శామీ ర్‌పేట గ్రామానికి చెందిన గడియారం కృష్ణ శర్మ-భాగ్యలక్ష్మి దంపతులు, గడియారం మురళీధర్‌శర్మ-సౌమ్య దంపతులు, బండి శ్రీరాములు-మాలతి దంపతులు అన్నదాన కార్యక్రమానికి చేయూత నిచ్చినట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ గౌడసంఘం సభ్యులతో పాటు పలువురు భక్తులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయ కులు,గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో టెక్ హ్యాక్ 3 పోస్టర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో టెక్ హ్యాక్ 3 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏయూలో జూన్ 28 నుంచి 30 వరకు నిర్వహించే టెక్ హ్యాక్‌లో విద్యార్థుల సృజనాత్మకత, వెబ్ డవలప్‌మెంట్, ఆండ్రాయిడ్ డవలప్‌మెంట్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) బ్లాక్చెయిన్, డేటా అనాలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, కీలకమైన డొమెన్లపై దృష్టి సారించే ఏడు సమాంతర హ్యాక్‌థాన్ల శ్రేణి ఈవెంట్లు ఉంటాయని తెలిపారు. ఈమేరకు ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, కంప్యూటర్ సైన్స్ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తిల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. టెక్ హ్యాక్ 3 కేవలం హ్యాకథాన్ కాదు 36 గంటల పరివర్తన నుభవం, మార్పును ప్రేరేపిస్తుందని, శక్తి వంతం, డ్రైవ్ చేస్తుందని సంతోషకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నప్పుడు సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణ భవిష్యత్తును రూపొందించడంలో చేరడానికి అన్ని వర్గాల నుంచి పాల్గొనేవారిని ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. టెక్ హ్యాక్‌లో పాల్గొనే వారికి రూ.1.50 లక్షల నగదు బహుమతి కోసం పోటీ పడే అవకాశాన్ని అందిస్తుందని ప్రతిభ పెంపొందించడానికి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు నిబద్దతకు నిదర్శనంగా ఈకార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. 25వేల ఆర్థిక సహాయం

**కడ్తాల్,మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కడ్తాల్ మండలంలోని స్థానిక వార్డులో మంగళవారం తెల్లవారుజామున 4.30 గం.లకు కోశిక మల్లేష్ భార్య కోశిక అండాలు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తగిలి చనిపోయింది. అదేవిధంగా తిరుపతి యాదమ్మ వివిధ కారణాలతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్త, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించారు. అదేవిధంగా కోశిక మల్లేష్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి రూ. 5 వేలు పద్మమ్మ కుటుంబానికి రూ. 5 వేలు అందించారు. ఇద్దరు కుటుంబాలకు కడ్తాల్ ఆమనగల్లు మండల పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పదివేల రూపాయలు అందించారు. కడ్తాల్ గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి కుటుంబాలకు ఎల్వవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఎర్రోళ్ల రాఘవేందర్, చెన్నకేశవులు, శ్రీరాములు, దేవేందర్, యాదయ్య, చంద్రశేఖర్, జల్కం నాగార్జున, మూడరవి తదితరులు ఉన్నారు.

## కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా మురారి వశిష్ట

**కొడంగల్,మే 14ప్రభాతవార్త**

సేవా కార్యక్రమాలలో ముందుంటున్న కొడంగల్ లయన్స్‌క్లబ్ నూతన అద ్యక్షులుగా లయన్ మురారి వశిష్ట ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంగళవారం పట్ట ణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చేర్మెన్ ఆర్.గురునాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన లయన్స్‌క్లబ్ సమావేశంలో 2024-25 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు.లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా సామాజిక కార్యకర్త కె.మురారి వశిష్ట ఎన్నికైయ్యారు.అలాగే సెక్రటరీగా కట్కం శివకుమార్‌గుప్త, కోషాధికారిగా వెంకట్‌రెడ్డి,సభ్యత్వ నమోదు కమిటీ చైర్మేన్‌గా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లను ఎన్నుకున్నారు.అలాగే ఉపాధ్యక్షులుగా లయన్ భాస్కర్,లోకూర్తి జయతీర్థాచారీ,కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు సభ్యులుగా భీంరాజ్, మునీర్,ట్రెసరర్‌గా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పీఆర్‌ఓగా ఎల్.శ్రీకిషన్‌రావులను ఎన్నుకున్నారు.సభ్యులుగా గురునాథ్ రెడ్డి,ముద్దప్ప దేశ్‌ముఖ్,వెంకట్‌రెడ్డి, దాస ప్పయాదవ్,శ్రీనివాస్‌రెడ్డి, మల్కి రెడ్డిలను ఎన్నుకున్నారు.సమావేశంలో కేవీ.రాజేందర్,కొత్రికె శ్రీనివాస్, వంశీ, శివరాజ్ పాటిల్,వినోద్,శ్రీశైలం తదిత రులు పాల్గొన్నారు.



మృతుడు కుటుంబసభ్యులతోకలిసి రాస్తారోకో చేస్తున్న సిపిఐ నాయకులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

### సిపిఐ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు రాస్తారోకో

**చేర్యాల, మే 14, ప్రభాతవార్త :** కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని సిపిఐ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి చేర్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషా(29) వృత్తి లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడని తెలిపారు. సోమవారం రాత్రి చేర్యాల నుండి సిద్దిపేటకు బైక్‌పై వెళ్తుండగా సిద్దిపేట-జనగామ రహదారి తాడూరు క్రాస్ వద్ద రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్నారు.రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో బైక్ అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గతంలోనూ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పలువురు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారన్నారు. యాకుబ్ బాబా కుటుంబానికి కాంట్రాక్టర్,ప్రాజెక్ట్ మేనేజర్ 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొమ్మూరి

**చేర్యాల, మే 14, ప్రభాతవార్త :** చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మొహమ్మద్ అహ్మద్ పెద్ద కుమారుడు యాకూబ్ పాషా సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాలలో వారిని పరమార్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం రోడ్డు కాంట్రాక్టర్‌తో మాట్లాడి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఫోన్‌లో తెలిపినట్లు వారు తెలిపారు.

## ఉపాధ్యాయులపై దాడి హేయమైన చర్య

### టిపిటిఎఫ్

**సంగారెడ్డి టౌన్, మే 14,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై పోలీసులచే లాఠీ చార్జి చేయించడం హేయమైన చర్య అని, దాడులు నిర్వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల రామచందరలు డిమాండ్ చేశారు. జిల్లాలోని నారాయణఖేడ్ శాసన సభ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన 5 రోజుల భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏక రీతిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై అమానుషంగా లాఠీ చార్జీ చేయడం తగునా అని ప్రశ్నించారు. తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలన అడిగితే పోలీసులతో దాడులు చేయిస్తారా అని మండిపడ్డారు. ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విధులను అంకిత భావంతో నిర్వహిస్తున్నారని పొగిడిన అధికారులే దాడులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై దాడులకు కారణమైన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నాగారం శ్రీనివాస్, అనుముల రామచందరలు డిమాండ్ చేశారు.

## ధాన్యం ప్రభుత్వం కొంటుంది..ఆందోళన వద్దు

### ఎంపిపి ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి



ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

**చిన్నశంకరంపేట, మే 14, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీ గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి శాలిపేటలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ రైతులు ఎవరూ కంగారు పడోద్దని, రైతులు కష్టపడి పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేస్తుందన్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని ఆమె స్పష్టం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని, వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని ఆమె సూచించారు. ఆమె వెంట మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీవీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్ మే, 14. ప్రభాతవార్త :** బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ శ్రీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ పూజారులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ తో శ్రీవీరభద్ర స్వామికి అబిషేకం, అర్చన, పుష్పాబిషేకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్బంగదా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడని వేడుకున్నారు.ప్రతి మంగళవారం వాల్దాస్ రాధామల్లేస్‌గౌడ్ బొంతపల్లిలో గల వీరభద్ర ఆలయానికి వస్తు శ్రీవీరభద్ర స్వామికి పూజలు చేయించడం జరుగుతుంది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**కొల్చారం, మే 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 2001-02 బ్యాచ్ పూర్వ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సంగాయిపేట గ్రామ శివారులోని పెంటయ్య ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించారు. అనంతరం ఉపాధ్యాయులు సుధాకర్, భగవాన్, రాజేశ్వరి, ప్రభు, వెంకట్ రామ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలలో చదివిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**కడ్తాల్, మే 14 ప్రభాతవార్త :**

కడ్తాల్ మండల కేంద్రంలో ఉదయం ఐదు గంటల సమయంలో రోజు మాదిరిగానే కోషిక అడాలు(40) మహిళ ఇంటి ముందు పని చేస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు కుడి చేతికి కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే అండాలు చనిపోయింది. అండాలుకు ఒక కూతురు శ్రావణి, ఒక కుమారుడు సంజయ్, భర్త మల్లేష్ ఉన్నాడు. కుమారుడు సంజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు.